# ధైర్యం పెంచండి వికలాంగత్వం జయించడి

**ఎంఈఓ కొండబాబు.**



**రౌతులపూడి పెన్ పవర్ డిసెంబర్ 3:** వికలాంగత్వాన్ని శాపం అని మరిచిన నాడే మనిషి మహనీయుడు అవుతాడని, అలాంటి వాళ్లే ఈనాడు ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రపంచ చరిత్రలో ప్రముఖులుగా వారు విధులు నిర్వహిస్తున్నారని మండల ఎడ్యుకేషనల్ శాఖ అధికారి కొండబాబు అన్నారు .

స్థానిక రౌతులపూడి గ్రామంలో భవిత

పాఠశాల యందు బుధవారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఉపాధ్యా

యుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనం

గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం పి పి గంటిమళ్ళ రాజ్యలక్ష్మి హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ కొండబాబు మాట్లాడుతూ మండలంలో గల భవిత కేంద్రం ద్వారా మానసిక వికలాంగ పిల్లలకు ఫిజియో థెరపీ ద్వారా బిగిసిన కండరాలను కరిగించి, వారిలో

శక్తిని పెంపొందించడం ద్వారా వారికి మాటలు నేర్పడం జరుగుతుందని అన్నారు. చూపు లేని అంధత్వ పిల్లల

కు బ్రెయిన్ లూయిస్ (సోషల్ ఈ బ్రెయిన్ వర్క్)ద్వారా పిల్లలకు చదవటం ,వ్రాయటం నేర్పించడం జరుగు

తుందని తెలిపారు. ప్రతి శుక్రవారం ప్రతి పిల్లలకు డాక్టర్ సోమేశ్వర ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి నెలకు ఒక రోజున వికలాంగ పిల్లలకు,వారి తల్లిదండ్రులకు కు ఆత్మస్థైర్యం పెంచేందుకు సైకాలజిస్ట్ ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించి ,అభివృద్ధికి తోడ్పాటు ఇస్తున్నామని ఆయన అన్నారు. పిల్లల కొరకు సేవలందిస్తున్న ఉపాధ్యాయులు శ్రీనివాసులు అప్పారావు లను ఆయన అభినందించారు. దాతల సహకారం ఉంటే మండలంలో భవిత కేంద్రం ద్వారా వికలాంగత్వం పిల్లలను ఆదుకొని, వారికి సేవలు చేసే అవకాశాలుంటాయని వచ్చిన ప్రజాప్రతినిధులు ఆయన కోరారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని భవిత కేంద్రంలో ఆటల పోటీల్లో గెలుపొందిన పిల్లలకు సభకు హాజరైన ప్రజాప్రతినిధుల ద్వారా బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో వికలాంగ పిల్లల అభివృద్ధికి మంచి మనసు గల దాతల ద్వారా ఉపకరణాలు సమకూర్చుకోనుట ద్వారా పిల్లలను మరింత అభివృద్ధి ఆదరణ ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాసిరెడ్డి భాస్కరరావు? సీఆర్పీలు శ్రీను పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి బ్లైండ్ క్రీడా కిరణం కరుణ కుమారి. జగదీశ్వరి



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 3.**
ఆంధ్రుల ఆశా కిరణం ఆదివాసి ముద్దుబిడ్డ కరుణ కుమారి అని ఆంధ్ర రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కొనియాడారు. ఆంధ్రాలోని మారుమూల ఆదివాసిల గ్రామానికి చెందిన కరుణ కుమారి ఇటీవల జరిగిన మొట్టమొదటి మహిళ ప్రపంచ బ్లైండ్ క్రికెట్ కప్పు పోటీలో పాల్గొన్నారు. తన ప్రతిభ పాట వాళ్ళతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. అయితే శాప్ డైరెక్టర్ జగదీశ్వరి కరుణ కుమారికి అభినందనలు తెలిపారు. ఘనంగా సన్మానించి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఆమెకు 20 వేల రూపాయల నగదు అందజేశారు. అనంతరం జగదీశ్వరి మాట్లాడుతూ ఆటలకు అంగత్వం అడ్డుకాకూడదన్నారు. ఎంతోమంది దివ్యాంగులు ఎన్నో రకాల క్రీడల్లో రాణిస్తూ అభివృద్ధి చెందుతున్నారన్న విషయాన్ని గుర్తు చేశారు. దివ్యాంగులు తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తూ ఆటల్లో రాణిస్తూ సకల అంగులకు పోటీగా నిలవాలన్నారు. కరుణ కుమారిని మిగిలిన వారు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

## వైకల్యం సంఘటన మాత్రమే సమస్య కాదు - శ్రీనివాసరావు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 3.** దివ్యాంగులకు ప్రభుత్వం ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను గోపాలపురం, పెద్దగూడెంలో ఉన్న మండల భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సమాజం ఎప్పుడూ కూడా చిన్న చూపు చూడకూడదని తెలిపారు. వైకల్యం అంటే వైఫల్యం కాదని వారికి విజేతలయ్యే సంకల్పం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందుంటున్నారన్నారు. ఆత్మస్థైర్యంతో అన్ని ప్రతిభా పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలుస్తూ ఉండడం వారి ప్రతిభకు నిదర్శనం అని కొనియాడారు. ప్రభుత్వం విద్య వైద్య సాంకేతిక రంగాల్లో వారికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తుంది అన్నారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి చదివే దివ్యాంగులకు 10 నెలలకు ఒకసారి మూడువేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషనల్ టీచర్ రమణ, సునీత, కే వీరభద్రం, శ్వేత, ఉపాధ్యాయులు అమలాపురం వెంకటేశులు, పైడి సురేష్ బాబు, నాగేశ్వరరావు, సిఆర్పి కొయ్య నాగరాజు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కథల పోటీలో ప్రధమ స్థానంలో నిలిచిన డి .స్నేహసిరి



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 3**:కథల పోటీలలో అంబాజీపేట జిల్లా పరిషత్ విద్యార్థులు ప్రతిభ

సెలయేరు మ్యాగజైన్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా జరిగిన కథల పోటీలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న డి .స్నేహసిరి పాఠశాల స్థాయిలో ప్రధమ బహుమతి సాధించింది. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న నంద్యాల అన్నపూర్ణతకు కన్సోలేషన్ బహుమతి లభించింది వీరి ఇరువురిని 2. 12 .25 మంగళవారం నేదునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ సభలో డిఈఓ సలీం భాషా బహుమతి, ప్రశంసా పత్రాలు మెమొంటోను అందజేశారు. ఇరువురిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడలి సాయిరాం, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు.

## కౌశల్ రాష్ట్రస్థాయి రిల్స్ విభాగానికి అంబాజీపేట విద్యార్థి ఎంపిక



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 3:**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న ఆకుల లక్ష్మీ ప్రసన్న జిల్లా స్థాయిలో జరిగిన కౌశల్ రియల్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

కౌశల్ రియల్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కలలి సాయిరాం తెలిపారు. ఈనెల 27వ తారీఖున తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటుందని అన్నారు. లక్ష్మీ ప్రసన్న ను ఇన్ చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బిఎస్ఎన్ సత్తిబాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్లు పంపిణీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 3:** జర్నలిస్టులకు ఉచితంగా హెల్మెట్లు ఇచ్చిన పదం వెంకటకృష్ణ కి అభినందనలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. మంగళవారం రాత్రి జీలుగుమిల్లి లో జి ఆర్ కె గెస్ట్ హౌస్ వద్ద పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు విధి నిర్వహణలో ప్రయాణించినప్పుడు హెల్మెట్లు కలిగి ఉంటే మంచిదని వారు అన్నారు . యువత ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. జర్నలిస్టులకు హెల్మెట్లు ఇవ్వాలని ఆలోచన రావడం పదం వెంకటకృష్ణ గొప్ప విషయమని అన్నారు. అదేవిధంగా పద్దం వెంకటకృష్ణ, తెల్లం హేమంత్ లకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని అన్నారు. ఏజెన్సీలో గిరిజనులు, గిరిజనేతరులు ఐక్యంగా ఉండి ఏజెన్సీ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం కి చెందిన జర్నలిస్టులకు సుమారు 75 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి క్రాంత్ కుమార్, ఎంపీపీ కె పోచమ్మ, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు బుడిపుటి చిరంజీవి, పసుపులేటి ప్రసాదు, దుర్గారావు ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పొలాల వద్దే ధాన్యం కొనాలి..
## నిర్బంధం కాకూడదు:... కాంగ్రెస్ నాయకుడు ధర్నాలకోట



**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 03 :** మాజీ కేంద్ర మంత్రి యం.యం. పల్లం రాజు ఆదేశాల మేరకు బుధవారం ప్రత్తిపాడు మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత పర్యటన నిర్వహించారు. రైతుల స్థితిగతులు, పంట కొనుగోలు సమస్యలపై ప్రత్యక్షంగా అవగాహన చేసుకున్నారు. రైతు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం నేరుగా రైతు పొలాల వద్దకే వెళ్లి కొనుగోలు చేసి, రైతులకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరింది. అనివార్య కారణాల వలన రైతు సేవా కేంద్రాల్లో నమోదు కాని రైతుల పంటను కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమం పిసిసి సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు ధరణాల కోటశ్రీను ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కొప్పన కోటేశ్వరరావు, కందిమల్ల శామ్యూల్, కాకర రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో రైతు అవగాహన వర్క్‌షాప్‌లో బండారు సంజీవ్



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్3:**దేవరపల్లి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన రైతు అవగాహన వర్క్‌షాప్‌లో యువ నాయకుడు బండారు సంజీవ్ పాల్గొన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందనేది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రబీ-ఖరీఫ్ పంటకాలాల వారీగా పెట్టుబడి, దిగుబడి, లాభనష్టాల అంచనాకు అధికారులు సహాయం అందించనున్నట్లు తెలిపారు. పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల ద్వారా రెండు విడతల్లో రైతులకు రూ.14 వేల జమ చేసినట్లు, త్వరలో మూడో విడతలో రూ.6 వేల విడుదల ఉంటుందని చెప్పారు. వరి, అరటి, కొబ్బరి ప్రధాన పంటలకు అనుబంధంగా చిన్నతరహా పరిశ్రమలకు రాయితీలు అందిస్తున్నట్లు, యువత, సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సేంద్రియ, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని ఉదహరించారు. స్థానిక రహదారి అభివృద్ధి విషయాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## గోపాలపురం ఆర్‌ఎస్‌కేలో పంటల సరళి-సాగు ప్రణాళికపై అవగాహన సదస్సు



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 3 :**గోపాలపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే)లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట బ్లాక్, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో పంటల సరళి-సాగు ప్రణాళికా విధానంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి, అనపర్తి నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ,వ్యవసాయ భూముల సాంద్రతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని,మట్టి పరీక్ష తప్పనిసరిగా చేయించుకుని దాని ఆధారంగా సాగు విధానం అనుసరించాలని

రైతులు సంఘాలుగా ఏర్పడి పంటలను కిట్టుబాటు ధరలకు విక్రయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్బటి మోహన్‌రావు, మైగాపుల గురవయ్య నాయుడు, అధికారి నాగేశ్వరరావు (నాగు), యాళ్ల మునేశ్వరరావు, ఆనే ముసలయ్య, వంగ ఉమా, మీసాల శ్రీను, పట్టాభిరామయ్య, వెంకటేశ్వరరావు, ప్రసన్న, మైగాపుల ఆదినారాయణ, నక్కా శీను, యాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి.

* శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 3.** క్రీడాకారులకు కావలసిన మౌలిక కావలసిన మౌలిక సదుపాయాలు అధికారులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి సూచించారు. ఏలూరులో ఉన్న క్రీడా మౌలిక సదుపాయాలను శాప్ చైర్మన్ రవి నాయుడు తో కలిసి ఆమె పరిశీలించారు. సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయాలి అనేది కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అన్నారు. అందులో భాగంగా క్రీడాకారులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులను కల్పించవలసిన ఉందన్నారు. మారుమూల గ్రామంలో ఉన్న ఎంతోమంది క్రీడాకారులు తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా క్రీడా వస్తువులు కొనుగోలు చేయలేక ఇబ్బంది పడుతున్నారు అన్నారు. అటువంటి వారికి ప్రభుత్వం తరుపున క్రీడా వస్తువులను అందజేస్తే బాగుంటుందన్నారు. అటువంటి క్రీడాకారులు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారు అన్నారు. అంతేకాకుండా క్రీడల్లో ప్రతి ఒక్కరు పాల్గొవాలన్నారు. ఆటలు ఆడడం వల్ల శరీరం శ్రమకు గురై శారీరక, మానసికంగా ఉల్లాసంగాను, ఆరోగ్యంగానూ ఉంటారు. ఆరోగ్యమైన యువత సమాజానికి ఎంతో అవసరం అన్నారు.

